దిన పత్రిక తొలి సమయం
శనివారం । 2 । మే । 2026

# ఘనంగా మాజీ శాసనసభ్యులు& ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు



తొలి సమయం, ఇల్లందు;మే, 01:

ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,70 సంవత్సరాల ఇల్లందు నియోజకవర్గ దశ,దిశను మార్చి, అభివృద్ధిలో తన మార్కును ప్రదర్శించి,ఇల్లందు నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళ ఎంఎల్ఏ గా పదవి బాధ్యతలు స్వీకరించి, ఐదు సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి, అసలు ఇల్లందు నియోజకవర్గంలో అసాధ్యం అనుకున్న పనులను కూడా సుసాధ్యం చేసి ప్రజలకు సంక్షేమ పాలనను అందించిన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు & ఇంఛార్జ్ బానోత్.హరిప్రియ నాయక్ పుట్టినరోజు సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మరియు మండల పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాజీ శాసనసభ్యులు శ్రీమతి భానోత్. హరిప్రియ నాయక్ ని ఘనంగా సత్కరించి పూల బొకే అందించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆశీస్సులతో మరో మారు ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు స్వీకరించి ప్రజలకు విశిష్టమైన సేవలు అందించి ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు ముఖ్య నేతలు మహిళా విభాగం, యూత్ విభాగం, టౌన్ విభాగం, అనుబంధ విభాగం, కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల హక్కులను పరిరక్షించాలి

## - అమరవీరులకు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు

తొలి సమయం,పండితాపురం; మే,01:

ప్రభుత్వ కార్యాలయాల లోనే కాకుండా ప్రైవేటు రంగాలలో పనిచేసే కార్మికులందరి హక్కులను పరిరక్షించాలని మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మేడే వేడుకలు గ్రానైట్, షెల్ఫ్ ల తయారీ, పెయింటింగ్, సుతారి, ఉపాధి హామీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్,మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో కూడి మే డే జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం ఇదే రోజున అంటే 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం, న్యాయమైన వేతనాల కోసం, రోజుకు8పని గంటలు మాత్రమే ఉండాలని హే మార్కెట్లో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పెట్టుబడిదారులు జరిపిన కాల్పులు, ఉరిశిక్షల రక్తపాతంలో ఎందరో కార్మికులు అమరవీరులయ్యారని, ఈ ఉద్యమ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు హక్కుల ను కొంతమేరకు సాధించుకోవడం జరిగిందని, చారిత్రక ఘట్టం జరిగిన ఈ రోజున మేడే జరుపుకోవడం కార్మికుల ఆనవాయితీగా వస్తుందని, ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించడం, వారి సమస్యలపై అవగాహన కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశమని, కానీ నేటికీ ప్రైవేట్ రంగాలైన ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు వస్త్ర దుకాణాలు, లాంటి తదితర ప్రైవేట్ సంస్థలలో పని చేసే కార్మికులకు శ్రమకు తగిన వేతనం రావడంలేదని, కార్పొరేట్ సంస్థలలో, పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రమదోపిడి జరుగుతున్నప్పటికీ, కార్మికుల హక్కులు పరిరక్షించాల్సిన లేబర్ అధికారులు చూసి చూడనట్లుగా ఉండడం దురదృష్టకరమని, ఇకనైనా ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ శ్రీను భూక్యా రవి ధరావత్ ఉపేందర్, భానోత్ నందా, గుగులోతు బావ్ సింగ్, ధరావత్ రాము గుగులోతు నగేష్, ధరావత్ శివాజీ, భానోత్ మున్నా, బానోత్ రమేష్ ధారావత్ నాగేశ్వరరావు, భూక్య నాగేంద్రబాబు నాగరాజు శ్రీను, ఉపేందర్ శంకర్, సాయి,వీరన్న, మాధవ సతీష్ అనిల్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# చికాగో అమరుల స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం అవసరం: ఐ. ఎఫ్. టి. యు



తొలి సమయం, కొమరారం; మే,01:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఐ .ఎఫ్. టి. యు ఆధ్వర్యంలో 140వ మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సెంటర్, పోచారం, అమర్సింగ్ తండా, బోయి తండా, సర్వే తండా, లక్ష్మీ నారాయణ తండా ప్రాంతాల్లో హమాలీ కార్మికులు జెండాలు ఆవిష్కరించారు. అల్లూరి సెంటర్లో హమాలీ నాయకుడు హచ్చ, పోచారంలో జర్పులా కోటు, సర్వే తండాలో పిక్న, లక్ష్మీ నారాయణ తండాలో అజ్మీరా శ్రీను, అమర్సింగ్ తండాలో వీరేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు సి పి ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మూడు మాలు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇల్లందు మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ మోతీలాల్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం పై రాజీలేని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో లక్షలాది మంది కార్మికులు భద్రత, రక్షణ లేకుండా పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పాత 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం 4 లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను హరించిందని విమర్శించారు. ఈ చట్టాలు కార్మికులను కట్టుబానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని, ఫ్యాక్టరీ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. అందువల్ల కార్మికులు చికాగో అమరుల స్ఫూర్తితో ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు జోగా క్రిష్ణ, మూడు మాలు, ఇర్ప భద్రయ్య, కుంజా నర్సయ్య, అవుదొడ్డి వెంకన్న తదితరులు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు హచ్చ, నాలి సుధాకర్, జీవన్, ఈరన్న, మోహన్, మంగీలాల్, శ్రీను, కోటు, గ్రామ నాయకులు తుడుం శ్రీను, కోడి పాపయ్య, రాజాలు, వాంకుడోతూ శ్రీను, హుస్సేన్, రాంచంద్, జర్పులా లక్ష్మణ్, భూక్యా లక్ష్మ, గంగవత్ హరి, సుమన్, ధర్మా, రాములు, అలాగే పి. వై. ఎల్, ఏ .ఐ .కె .ఎమ్. ఎస్ నాయకులు మరియు అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

# చికాగో అమరుల త్యాగాలను పరిహాసం చేస్తున్న కేంద్రం: సి.పి.ఐ



తొలి సమయం, వనపర్తి; మే, 01:

అమెరికా చికాగో లో కార్మిక అమరుల ప్రాణత్యాగంతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కేంద్ర బిజెపి ప్రభుత్వం పరిహాసం చేస్తోందని బుద్ధి చెప్పాలని కార్మికలోకానికి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, వనపర్తి నియోజకవర్గకార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తిలో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో 141 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్రెమ్మ గుడి, పార్టీ ఆఫీస్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, టీచర్స్ కాలనీ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో విజయ రాములు, కళావతమ్మ, చంద్రయ్య, పృథ్వీ నాదం, ఎర్ర కురుమయ్య ఎర్రజెండాలను ఆవిష్కరించగా స్నేహ ఫుట్పాత్ సెంటర్, జిల్లా ఆస్పత్రి, మెడికల్ కాలేజ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతన్న, శ్రీను ఏఐటీయూసీ అరుణ పతాకాలను ఆవిష్కరించారు. 18 గంటల పరిధినాన్ని తగ్గించాలని, కనీస వేతనం ఇవ్వాలని అమెరికా చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ఉద్యమించారన్నారు. పాలకులు జరిపిన కాల్పుల్లో చాలామంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అందులో ఒక కార్మికుడు తన శరీరం నుంచి కారుతున్న రక్తంలో తన అంగీని తడిపి ఎగరవేశారని అదే నేడు ఎర్రజెండాగా ప్రపంచ కార్మికులకు కష్టజీవులకు అండగా ఉండి పోరాడు పొందన్నారు. అమరుల పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినం ప్రపంచవ్యాప్తంగా అమలవుతుండగా భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను లేబర్ కోడలుగా మార్చి పని దినం 12 గంటలకు పెంచటం దుర్మార్గమన్నారు. కార్మికుల శ్రమను సంపన్నులకు దోచి పెట్టేందుకే నరేంద్ర మోడీ 12 గంటల పని దినం చేశారని వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. స్వాతంత్ర కాలం నుంచి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా విభజించి వేతనం కోసం పోరాడే హక్కు, సంగం పెట్టుకునే హక్కు లేకుండా చేసిన నరేంద్ర మోడీ దుర్మార్గం ప్రభుత్వానికి కార్మికుల ఐక్యమై బుద్ధి చెప్పాలన్నారు. కార్మికులు సంఘటితంగా పోరాడితేనే వారి హక్కులు దక్కుతాయి అన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ ఎర్రజెండాల కింద ప్రజలు కార్మికులు ఏకమై పోరాడాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, సీనియర్ నేత కళావతమ్మ,సిపిఐ, ఏఐటీయూసీ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డిహెచ్పిఎస్ నేతలు చంద్రయ్య, పృథ్వీ, నాదం గోపాలకృష్ణ, ఎర్రకుర్మయ్య, శేఖర్ ,మహేష్, వెంకటయ్య, విష్ణు, అశోక్,లక్ష్మీనారాయణ, రాంబాబు, శిరీష ,జ్యోతి, సాయి, లీల ,వంశీ ,రూప ,నరేష్ ,స్వామి, శ్రీను ,నరసింహ, శాంతయ్య, నరేందర్, లక్ష్మి, రాజేష్, శ్రీకాంత్, జలాల్ ,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వచ్చిన ఎస్ఐ వెంకటేష్ గౌడ్‌ని ఘనంగా సన్మానం చేసిన టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు



తొలి సమయం పెబ్బేరు మే 1

లింగాల పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై పెబ్బేరు పోలీస్ స్టేషన్ కి వచ్చిన వెంకటేష్ గౌడ్ ని పార్టీ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందరు కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగిందిఅందరు కలిసి స్వీట్స్ తినిపించడం జరిగింది. శాంతి భద్రతలను కాపాడాలని, నిస్పక్ష పాతంగా పని చేయాలని,అత్యంత నిబద్ధతతో, సమర్ధతతో, శ్రద్ధతో విధులు నిర్వర్తించి జిల్లా పోలీసు వ్యవస్థకు విశేష సేవలు అందించాలని, భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో, విజయవంతమైన సేవలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల సాయి నాథ్, శేఖర్ గౌడ్ ,సాయిరెడ్డి ,రామన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఎం రాములు, వసంత్, గోవర్ధన్ రెడ్డి ,సిద్ధిరాములు, మహేష్, బీసన్న, వెంకటేష్ ,కుమ్మరి సురేష్, బిందెల హనుమంతు, శేఖర్ ఆచారి, వెంకటరెడ్డి ,షేకుల శీను, పర్వతాలు,మోతే హనుమంతు ,సురేష్ ,కరణ్ తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపూర్ గ్రామంలో ఘనంగా మేడే కార్మిక దినోత్సవం



తొలి సమయం శ్రీరంగాపూర్ మే 1

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో మే డే కార్మికుల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది కార్మికుల దినోత్సవం ఇది శ్రమజీవుల కార్మికుల త్యాగాలను పోరాటాలను వారి ఐక్యతను గుర్తు చేసుకుని రోజు 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం చేసిన పోరాటమే దీనికి పునాది మన భారతదేశంలో మే డే 1923లో చైనాలో జరుపుకున్నారు మేడే దినోత్సవం ను చాలా దేశాలలో ప్రభుత్వ సెలువదినంగా తీసుకోవడం జరిగింది మే డే అంటే రక్షించండి అని అర్థం ఇది విమానాలు లేదా నౌకలలో అత్యవసర సమయంలో ఉపయోగించే పదం దీన్ని సాధారణంగా మే 1న జరుపుకునేది కార్మిక దినోత్సవం ఇందులో భాగంగా గ్రామం ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుర గౌని భారతి ఎల్లా గౌడ్ ఉప సర్పంచ్ సామేలు వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ వాడు మెంబర్లు కార్మికులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ల ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరణ



తొలి సమయం, ఇల్లందు;మే, 01:

కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా ఇల్లందు మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషియన్లు సమిష్టిగా సమావేశమై తమ వృత్తికి సంబంధించిన సమస్యలను చర్చించారు.కార్యక్రమంలో మాట్లాడిన పలువురు, ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరస్పరం పంచుకోవడం అవసరమని, ఎవరికైనా సమస్య ఎదురైతే అందరూ కలిసి సహకరించుకోవాలని నిర్ణయించారు. ఐక్యతతో ఉంటేనే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రామ్ కోటి, రమేష్, రాధాకృష్ణ,రాజశేఖర్, భూక్య కోటి, బిక్షమయ్య, నరేందర్ రెడ్డి, నరసింహారావు, రామస్వామి, శ్రీకాంత్, సురేష్, శ్రీనివాసరావు, గోపి, శివ, వెంకన్న, కలీం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై అధికారుల ఉక్కుపాదం

## 80 ట్రాక్టర్ల ఇసుక సీజ్

## తొలి సమయం ఎఫెక్ట్

తొలి సమయం, మహబూబాబాద్, ఏప్రిల్ 30:

గుర్రప్ప తండా ఆకేరు వాగులో అక్రమంగా ఇసుక తోడేస్తుండటంతో వ్యవసాయ భూములు, బోర్లు అడుగంటిపోతున్నాయని రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఈ అంశాన్ని తొలి సమయం ప్రముఖంగా ప్రచురించింది. వార్తకు స్పందించిన జిల్లా యంత్రాంగం, మరిపెడ మండల అధికారులు ఆకేరు పరిసరాల్లో దాడులు నిర్వహించి సుమారు 80 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశారు. గ్రామ పాలన అధికారి, మండల గిర్ధవర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం మే 1న మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు అధికారులు తెలిపారు. వార్తకు స్పందించిన అధికారులకు తొలి సమయం కృతజ్ఞతలు తెలిపింది.



గుర్రప్ప తండా - ఆకేరు ఇసుక తోడేస్తున్నారు

- వోల్టా చట్టాన్ని అటకెక్కించిన ఇసుక దొంగలు
- భూగర్భ జలాలు, బోర్లు అడుగంటు పోతాయని ఆందోళనలో గుర్రప్ప తండా రైతులు
- కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన పలు గ్రామాల్లోని రైతులు
- అధికారులు చర్యలు తీసుకోవాలి

తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 29:

గత టిఆర్ఎస్ పరిపాలనలో జోరుగా సాగిన ఆకేరు ఇసుక దందా ఇప్పటికే కొనసాగుతుందా! పట్టించుకోవలసిన అధికారులు ప్రభుత్వం మారినా పాత ప్రభుత్వంలో ఉన్న అలవాటుని కొనసాగిస్తున్నారా, ఎండల తీవ్రతతో ఆకేరు ఇసుకను తోడేస్తుంటే, భూగర్భ జలాలు, బోర్లు ఎండిపోతా... రైతులు ఆందోళన చెందుతున్నారా! సామూహికంగా కలెక్ట... కంప్లైంట్ చేసినా ఫలితం లేక నిరాశ చెందుతున్నారా అం... నిజమే అనే సమాధానాలు వస్తున్నాయి...మరిపెడ మండలం గుర్రప్ప తండా కు కిలోమీటర్ దూరంలో ఉన్న ఆకేరు ను ఇసుక దొంగలు తోడేస్తున్నారు.. రాత్రింబవళ్లు ఇసుక తోలుకాలతో గూడెప్ప తండావాసులు ఇసుక తోలకాలతో , నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, బినామీ పేర్లతో ఉన్నాయని ఆరోపణలు వినపడుతున్నాయి. ట్రాక్టర్లు తోలే డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లపై ...



# పదవతరగతి ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం





తొలి సమయం పెబ్బేరు మే 1

ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 12వ వార్డుకు చెందిన భాషా దంపతుల కుమారుడు మహబూబ్ మరియు ఇంటర్లో ర్యాంక్ సాధించిన భాష కూతురు అప్స సన్నజాజుల రాజు దంపతుల కుమారుడు ఆకాష్, కమ్మరి రాఘవాచారి దంపతుల కుమారుడు నిఖిల్, వల్లప్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కుమారుడు రక్షిత్ రెడ్డి మంచి మార్కులు సాధించడంతో 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి స్పందించి వారి తల్లిదండ్రులకు అభినందనలూ తెలుపుతూ వారి వారి ఇంటికి వెళ్లి షాల్వులతో సన్మానించడం జరిగిందిఇట్టి కార్యక్ర మంలో విద్యార్థులు ఉన్నతవిద్యనుఅభ్యసించాలని ఆకాంక్షించారు .ఇట్టి కార్యక్రమంలో సాయి రెడ్డి ,ఖదీర్, శేకరాచారి, సాయి శ్రీనివాస్ రెడ్డి, భతులరాజు ,శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.